

పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ సూరజ్ పిన్ని

నగర పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం

- ఒత్తిడితో కూడిన జీవనం, నిద్రలేమి కారణం: ఏఐఎన్‌యూ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి, నిద్రలేమి కారణంగా పురుషులు వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయని బంజారాహిల్స్ ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోం దని, ప్రతీ ఇద్దరు మహిళలు, పురుషుల్లో లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ సూరజ్ పిన్నితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ, పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతాన రాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. పురుషుల కోసం రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్షలు ఉంటాయని తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అధ్యక్షుడి బహిష్కరణ

- మరికొందరిపైనా వేటు
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్రమాల కోసం అడహక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి టీడబ్ల్యూజేఎఫ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును శాశ్వతంగా బహిష్కరించాలని తీర్మానించింది. వీరి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 'వీరంతా కొంతకాలంగా సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో టీబ్ల్యూజేఎఫ్‌కు భంగం కలిగిస్తూ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. ఇక నుంచి వీరికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తో ఎలాంటి సంబంధం లేదు. వీరు నిర్వహించే సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు టీడబ్ల్యూజేఎఫ్‌కు సంబంధం లేదన్న విషయాన్ని జర్నలిస్టు మిత్రులు, సంఘం శ్రేయోభిలాషులు గుర్తించాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య పేర్కొన్నారు.

వీసా గడువు ముగిసినా అక్రమంగా తిష్ఠ

- నైజీరియన్ స్మగ్లర్ ఆటకట్టించిన హెచ్ న్యూ టీమ్
- దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసిన నగరంలో అక్రమంగా ఉంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ) డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. నైజీరియాకు చెందిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. స్టూడెంట్ వీసాపై 2021 లో ఇండియాకు వచ్చి బెంగళూరులోని నోబుల్ కాలేజీలో బీసీఏలో చేరాడు. కొద్దిరోజులకే చదువు మానేసిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. బెంగళూరులోని నైజీరియన్స్‌తో కలిసి కమీషన్ తీసుకుని బెంగళూరు, హైదరాబాద్‌లోని పెడ్లర్స్‌కు డ్రగ్స్ సరఫరా చేసేవాడు. డ్రగ్స్ స్మగ్లర్స్‌పై నిఘా పెట్టిన హెచ్‌న్యూ పోలీసులు.. బంజారాహిల్స్‌లో ఓ డ్రగ్స్ పెడ్లర్‌తో కలిసి ఓన్యూక్వూ కిలేచీ విక్టర్ తిరుగుతున్నట్లు సమాచారం అందింది. రంగంలోకి దిగిన హెచ్ న్యూ పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెడ్లర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నైజీరియన్ వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడం, 2024 ఏప్రిల్‌లోనే వీసా గడువు ముగిసిపోయినట్లు గుర్తించారు. అతని పాస్‌పోర్టు మాత్రమే 2028 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉంది. దీంతో ఓన్యూక్వూ కిలేచీ విక్టర్‌ను దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో విమానం ఎక్కించి వారి దేశానికి డిపోర్టేషన్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 మంది నైజీరియా స్మగ్లర్స్‌ను హెచ్ న్యూ పోలీసులు డిపోర్టేషన్ చేశారని, 2022 నుంచి ఇప్పటి వరకు 33 మంది విదేశీ స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

విద్యార్థినిపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు, రూ. 10 వేలు జరిమానా

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో జూనియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ సీనియర్ విద్యార్థికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన ఆశం శ్రీరాములు(18) నగరంలోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న జూనియర్ విద్యార్థిని(16)పై కన్నేశాడు. ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. బాలిక నగ్న ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. వాటిని చూపించి డబ్బు ఇవ్వాలని వేధించాడు. ఈ క్రమంలో బాలికపై శ్రీరాములు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తల్లిదండ్రులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా లాలాగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు పక్కాగా ఆధారాలు సేకరించి నిందితుడుని నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శ్రీరాములుకు 25 జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు.



బొమ్మలు అదుర్స్



తెలుగు చిత్రకళా రంగంలో తమదైన ప్రత్యేకతకు చాటుకున్న ఆరుగురు ఆర్టిస్టులు గీసిన 'బ్లాక్ అండ్ వైట్' రేఖాచిత్రాల మాలికలు కళాభిమానులను అలరిస్తున్నాయి. రకరకాల థీమ్స్‌తో తెల్ల కాగితంపై నల్ల గీతలతో ఆకృతి దాల్చిన 90కుపైగా రేఖాచిత్రాలు అదుర్స్ అనిపించాయి. శంకర్ పామర్తి, తల్లావజల శివాజీ. మాకినీడి శ్రీనివాసరామ్, రాజేష్ నాగులకొండ తదితరులు వేసిన ఈ చిత్రాలు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఐకాన్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు. ఈ నెల 16 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందనినిర్వాహకులు చెప్పారు.
- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)

ఇవేం రోడ్లు..?



శ్రీదేవి థియేటర్ రోడ్డు నుంచి రాజేందర్‌రెడ్డి కమాన్ వెళ్లే రోడ్డు

- గుంతలమయంగా మారిన రహదారులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పాదచారులకు సైతం తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న ప్రజలు

చందానగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్-21 పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. గుంతలు, కంకర తేలి ప్రమాదకరంగా మారుతున్నాయి. కాలనీలు, బస్తీల్లోని అంతర్గత రహదారులను బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లపై వెళ్తూ ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నారు.



హుడా కాలనీ సాయిబాబా ఆలయం రోడ్డు..

అధ్వానంగా రోడ్లు..

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి హుడాకాలనీ సాయిబాబా దేవాలయం, జాతీయ రహదారి గంగారం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి కేఎస్‌ఆర్ మీదుగా అపర్ణ హిల్ పార్క్ వరకు, చందానగర్ జాతీయ రహదారి నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు, చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ హుడా పార్క్ నుంచి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి గంగారం చౌరస్తా వరకు, తారానగర్ పోచమ్మ దేవాలయం నుంచి సాయిమారుతి ఎన్‌క్లేవ్ అనసూయ అపార్ట్‌మెంట్ వరకు గల రోడ్లు గుంతలతో అధ్వానంగా మారాయి.

మరమ్మతులు ఇలాగేనా..?

గుంతలమయంగా మారిన రోడ్లపై వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిచోట్ల సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతల్లో బీటీ మిక్స్ చేసి, మరికొన్ని బీటీ రోడ్లలో ఏర్పడిన గుంతల్లో సీసీ మిక్స్ చేసి మరమ్మతులు చేశారు. దీంతో అవి రెండు మూడు రోజులకే తిరిగి గుంతలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు గుంతలను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.



పీజేఆర్ స్టేడియం నుంచి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు గల రోడ్డులో గంతలు

మరమ్మతులు చేపట్టాలి

ఇటీవల కురిసిన వర్షాలకు చందానగర్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతల రోడ్లపై నడవాలంటే పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలి. **- జనార్దన్, చందానగర్**

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

భారీ వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాలు తగ్గిపోయి 20 రోజులు అవుతున్నా మరమ్మతులు చేయడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.
- తాడిబోయిన రామస్వామి, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి

64 చెరువులను అభివృద్ధి చేస్తా



సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత గుర్నాధం చెరువు



చెరువును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- గుర్నాధం చెరువు పునరుద్ధరణ పనులు పూర్తి
- అభివృద్ధికి సహకరించిన సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభం

మియాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్, నెక్సస్ మాల్ సీఎస్‌ఆర్ నిధులతో మియాపూర్ పరిధిలోని గుర్నాధం చెరువు పునరుజ్జీవం, సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులను పునరుద్ధరించడం వల్ల జీవ వైవిధ్యం మెరుగుపడుతుందన్నారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేవారు దేవుళ్లతో సమానమని ఆయన పేర్కొన్నారు. గుర్నాధం చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం భాగస్వామ్యానికి ఉదాహరణ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో నెక్సస్ మాల్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధే ధ్యేయం..

హైదర్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు రూ.70 లక్షల అంచనా వ్యయంతో త్వరలో సర్వీస్ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రోడ్ల పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఈఈ గోవర్దన్, ఏఈ నిఖిల్, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, కావూరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం బాలానగర్ డివిజన్‌లోని వినాయకనగర్‌లో జరుగుతున్న రోడ్డు పనులను కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు కటింగ్ ఎంత వరకు చేశారన్న విషయంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కవిత, కాలనీ అధ్యక్షుడు సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అధికారులు

బాలానగర్‌లో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

కూకట్‌పల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పరిధిలో జనసాంద్రత ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశాల్లో బాంబ్‌స్క్వాడ్, ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించామని బాలానగర్ ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు పేర్కొన్నారు. సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు ఐడీపీఎల్, డీమార్ట్, విమలటాకీస్, రాజు కాలనీలోని దుర్గామాత ఆలయం, సాయినగర్‌లోని సాయినాగేంద్ర ఆలయం, శివాలయం, నర్సాపూర్ చౌరస్తా, బస్టాండ్‌తో పాటు పలు ప్రాంతాలలో బాంబ్‌స్క్వాడ్‌త సోదాలు నిర్వహించారు. నాకాబందీతో పాటు సున్నిత ప్రాంతాలలో ఎల్లపుడూ నిఘా ఉంటుందని ఎస్‌హెచ్‌వో నర్సింహరాజు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, అనుమానాస్పద వస్తువులు ఉన్నా వెంటనే 100కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



రద్దీ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, బాంబ్‌స్క్వాడ్ నిపుణులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 45, బెండకాయ 65, పచ్చి మిర్చి 38, బజ్జి మిర్చి 50, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 21, బీన్స్ 60, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 70, బీట్‌రూట్ 40, క్యాప్సికం 45, ఆలుగడ్డ 26, కీర 20, దోసకాయ 23, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50,

నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



దవాఖానాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

బస్తీ దవాఖానా పరిశీలన

అల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్ బస్తీ దవాఖానాను కార్పొరేటర్ సబీహా బేగం బుధవారం పరిశీలించారు. బస్తీ దవాఖానా ప్రాంగణంలో వాష్‌రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సదుపాయాలు కల్పించడమే పాలకులకు ప్రాధాన్యతగా ఉండాలని కార్పొరేటర్ పేర్కొన్నారు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాందేవ్‌రావు హాస్పిటల్, ఆకార్ ఆషా హాస్పిటల్, శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం, బిగ్ సీ, కల్యాణ్ జ్యువెలర్స్, విజేత సూపర్ మార్కెట్.. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసాపేట్ వార్డు ఆఫీస్, గూడ్స్ షెడ్ రోడ్డు, యాదవ బస్తీ, అంబేడ్కర్ నగర్, ఎస్సీ నగర్, జేపీ నగర్, పార్కింగ్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పద్మావతి నగర్ ఫీడర్ పరిధిలోని జేకే పాయింట్ హోటల్, రాజాప్రతాప్ నగర్, ఆర్‌కే సొసైటీ, థామస్ స్కూల్, శివబస్తీ ప్రాంతం, కే.ఎస్.నగర్, దర్గా ఏరియా, అల్లాపూర్ బస్తీ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

వనభోజనాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



కమ్మ సంఘం వనభోజనాల ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర కమ్మ సంఘాల కన్వీనర్ బండి రమేష్ గురువారం వనభోజనాలు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వనభోజనాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. సంఘంలోని ప్రముఖులను ఆహ్వానించడంతో పాటు వనభోజనాలకు వచ్చే వారికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక, పార్కింగ్, భోజనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అక్షయ శ్రీనివాస్, సాయిబాబు చౌదరి, కిలారు శ్రీనివాసబాబు, సిరిపురపు మధు, రామకృష్ణ, రమేష్, రామారావు, వసంతరావు, శివ తదితరులు ఉన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు



రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతుబజార్ ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డు వద్ద గుంతల పడిన రహదారికి బుధవారం మరమ్మతులు చేశారు. ఈ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మబండ డంపింగ్ యార్డు వద్ద చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, షౌకత్‌అలీమున్నా, పోశెట్టిగౌడ్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాష్ ఆయిల్ విక్రేత అరెస్ట్

హైదర్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): హ్యాష్ ఆయిల్‌ను విక్రయించడానికి యత్నించిన యువకుడిని కేపీహెచ్‌బీ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాకు చెందిన బాదల్ హల్దార్ (20) రూ.8వేలకు 730 ఎంఎల్ హ్యాష్ ఆయిల్‌ను ఒడిశాలో కొని కేపీహెచ్‌బీలో రూ.30-40వేలకు విక్రయించే ప్రయత్నం చేశాడు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు క్యాబ్‌లో ఉన్న యువకుడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అతడి వద్ద నుంచి హ్యాష్ ఆయిల్, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లింగం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాదాపూర్‌లో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్

హైటెక్‌సిటీ, నవంబరు 12 (ఆంధ్రజోతి): మిల్లెట్స్‌తో చేసిన ఆహారం ఆరోగ్యకరంగా ఉంటుందని మిల్లెట్ నేషనల్ మీడియా చైర్మన్ ప్రసన్న శ్రీనివాస్ సరకడం అన్నారు. బుధవారం మాదాపూర్‌లోని ఓ హోటల్లో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లెట్ మదర్స్ చిరుదాన్యాలతో వంటలు ఎలా వండాలో చేసి చూపించారు. ఆరోగ్యం, సాధికారత కోసం మెగా మిల్లెట్ మారథాన్ డిసెంబరు 7న నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విజేతలను మోడల్ మిల్లెట్ మదర్స్‌గా ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.లక్ష బహుమతిగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సౌరబ్ సురేఖ, పూజా లఖాటియా, డాక్టర్ గిరిధర్, డాక్టర్ మోనిక తదితరులు పాల్గొన్నారు.



పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ సూరజ్ పిన్ని

నగర పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం

- ఒత్తిడితో కూడిన జీవనం, నిద్రలేమి కారణం: ఏఐఎన్‌యూ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి, నిద్రలేమి కారణంగా పురుషులు వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయని బంజారాహిల్స్ ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోం దని, ప్రతీ ఇద్దరు మహిళలు, పురుషుల్లో లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సూరజ్ పిన్నితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ, పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతాన రాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. పురుషుల కోసం రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్షలు ఉంటాయని తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అధ్యక్షుడి బహిష్కరణ

- మరికొందరిపైనా వేటు
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్రమాల కోసం అడహక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి టీడబ్ల్యూజేఎఫ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును శాశ్వతంగా బహిష్కరించాలని తీర్మానించింది. వీరి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 'వీరంతా కొంతకాలంగా సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో టీబ్ల్యూజేఎఫ్‌కు భంగం కలిగిస్తూ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. ఇక నుంచి వీరికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తో ఎలాంటి సంబంధం లేదు. వీరు నిర్వహించే సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు టీడబ్ల్యూజేఎఫ్‌కు సంబంధం లేదన్న విషయాన్ని జర్నలిస్టు మిత్రులు, సంఘం శ్రేయోభిలాషులు గుర్తించాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య పేర్కొన్నారు.

వీసా గడువు ముగిసినా అక్రమంగా తిష్ఠ

- నైజీరియన్ స్మగ్లర్ ఆటకట్టించిన హెచ్ న్యూ టీమ్
- దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసిన నగరంలో అక్రమంగా ఉంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ) డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం... నైజీరియాకు చెందిన ఓన్యాక్వా కిలేచీ విక్టర్.. స్టూడెంట్ వీసాపై 2021 లో ఇండియాకు వచ్చి బెంగళూరులోని నోబుల్ కాలేజీలో బీసీఏలో చేరాడు. కొద్దిరోజులకే చదువు మానేసిన ఓన్యాక్వా కిలేచీ విక్టర్.. బెంగళూరులోని నైజీరియన్స్‌తో కలిసి కమీషన్ తీసుకుని బెంగళూరు, హైదరాబాద్‌లోని పెడ్లర్స్‌కు డ్రగ్స్ సరఫరా చేసేవాడు. డ్రగ్స్ స్మగ్లర్స్‌పై నిఘా పెట్టిన హెచ్‌న్యూ పోలీసులు.. బంజారాహిల్స్‌లో ఓ డ్రగ్స్ పెడ్లర్‌తో కలిసి ఓన్యాక్వా కిలేచీ విక్టర్ తిరుగుతున్నట్లు సమాచారం అందింది. రంగంలోకి దిగిన హెచ్ న్యూ పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెడ్లర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నైజీరియన్ వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడం, 2024 ఏప్రిల్‌లోనే వీసా గడువు ముగిసిపోయినట్లు గుర్తించారు. అతని పాస్‌పోర్టు మాత్రమే 2028 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉంది. దీంతో ఓన్యాక్వా కిలేచీ విక్టర్‌ను దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీ.సీ. సజ్జనార్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టులో విమానం ఎక్కించి వారి దేశానికి డిపోర్టేషన్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 మంది నైజీరియా స్మగ్లర్స్‌ను హెచ్ న్యూ పోలీసులు డిపోర్టేషన్ చేశారని, 2022 నుంచి ఇప్పటి వరకు 33 మంది విదేశీ స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

విద్యార్థినిపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు, రూ. 10 వేలు జరిమానా

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో జూనియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ సీనియర్ విద్యార్థికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన ఆశం శ్రీరాములు(18) నగరంలోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న జూనియర్ విద్యార్థిని(16)పై కన్నేశాడు. ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. బాలిక నగ్న ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. వాటిని చూపించి డబ్బు ఇవ్వాలని వేధించాడు. ఈ క్రమంలో బాలికపై శ్రీరాములు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తల్లిదండ్రులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా లాలాగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు పక్కాగా ఆధారాలు సేకరించి నిందితుడుని నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శ్రీరాములుకు 25 జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు.



బొమ్మలు అదుర్స్



తెలుగు చిత్రకళా రంగంలో తమదైన ప్రత్యేకతకు చాటుకున్న ఆరుగురు ఆర్టిస్టులు గీసిన 'బ్లాక్ అండ్ వైట్' రేఖాచిత్రాల మాలికలు కళాభిమానులను అలరిస్తున్నాయి. రకరకాల థీమ్స్‌తో తెల్ల కాగితంపై నల్ల గీతలతో ఆకృతి దాల్చిన 90కుపైగా రేఖాచిత్రాలు అదుర్స్ అనిపించాయి. శంకర్ పామర్తి, తల్లావజల శివాజి. మాకినీడి శ్రీనివాసరామ్, రాజేష్ నాగులకొండ తదితరులు వేసిన ఈ చిత్రాలు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఐకాన్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు. ఈ నెల 16 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందనినిర్వాహకులు చెప్పారు.
- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)



చెరువును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ



పనులు పూర్తయిన తర్వాత గుర్నాధం చెరువు

64 చెరువులను అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- గుర్నాధం చెరువు పునరుద్ధరణ పనులు పూర్తి
- అభివృద్ధికి సహకరించిన సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభం

మియాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మల్లిగవాడ్ ఫౌండేషన్, నెక్సస్ మాల్ సీఎస్‌ఆర్ నిధులతో మియాపూర్ పరిధిలోని గుర్నాధం చెరువు పునరుజ్జీవం, సుందరీకరణ పనులు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులను పునరుద్ధరించడం వల్ల జీవ వైవిధ్యం మెరుగుపడుతుందన్నారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేవారు దేవుళ్లతో సమానమని ఆయన పేర్కొన్నారు. గుర్నాధం చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం భాగస్వామ్యానికి ఉదాహరణ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో నెక్సస్ మాల్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధే ధ్యేయం..

హైదర్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు రూ.70 లక్షల అంచనా వ్యయంతో త్వరలో సర్వీస్ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ గోవర్ధన్, ఏఈ నిఖిల్, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, కావూరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు



రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతుబజార్ ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డు వద్ద గుంతల పడిన రహదారికి బుధవారం మరమ్మతులు చేశారు. ఈ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మబండ డంపింగ్ యార్డు వద్ద చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, షౌకత్‌అలీమున్నా, పోశెట్టి గౌడ్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్నోవేటర్స్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

టీహబ్‌లో 'హైదరాబాద్ ఇన్నోవేషన్ సదస్సు'

రాయదుర్గం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య, మేథో సంపత్తి, వాణిజ్యీకరణపై ఇండో యూరోపియన్ స్టార్టప్ ఫస్ట్ జెన్-ఇండో యూరో సింక్రనైజేషన్ సంయుక్తంగా టీహబ్‌లో బుధవారం హైదరాబాద్ ఇన్నోవేషన్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్య, పరిశ్రమలు, ఆవిష్కరణ రంగాలకు చెందిన పలువురు పాల్గొన్నారు. ఫస్ట్ జెన్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఫిలిప్ అన్సస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025లో ఇండో-యూరోపియన్ భాగస్వామ్యానికి కొత్త దిశ చూపనుందన్నారు. స్థిరమైన ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాల ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆవిష్కరణ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శిథిలమైన మ్యాన్‌హోల్

హైటెక్‌సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని కెనరా బ్యాంక్ ముందు మురుగు పరుగు తీస్తుంది. ఆ మార్గంలో నడిచి వెళ్లేవారు మురుగు నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నారు. ఎన్నో రోజులుగా సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, మ్యాన్‌హోల్ మూత శిథిలమైందని స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రమాదం పొంచి ఉందని చెప్తూ ఆ మార్గంలో వెళ్లే వారికోసం మ్యాన్‌హోల్ మధ్యలో ఓ కర్రను పెట్టి క్లాత్ ఉంచారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మాదాపూర్‌లో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్

హైటెక్‌సిటీ, నవంబరు 12 (ఆంధ్రజోతి): మిల్లెట్స్‌తో చేసిన ఆహారం ఆరోగ్యకరంగా ఉంటుందని మిల్లెట్ నేషనల్ మీడియా చైర్మన్ ప్రసన్న శ్రీనివాస్ సరకడం అన్నారు. బుధవారం మాదాపూర్‌లోని ఓ హోటల్లో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లెట్ మదర్స్ చిరుదాన్యాలతో వంటలు ఎలా వండాలో చేసి చూపించారు. ఆరోగ్యం, సాధికారత కోసం మెగా మిల్లెట్ మారథాన్ డిసెంబరు 7న నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విజేతలను మోడల్ మిల్లెట్ మదర్స్‌గా ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.లక్ష బహుమతిగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సౌరబ్ సురేఖ, పూజా లఖాటియా, డాక్టర్ గిరిధర్, డాక్టర్ మోనిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ గౌతమినగర్‌లో శ్రీకాంత్‌స్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్, మిరియాల రాఘవరావు, సత్యనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యర్థాలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

జర్నలిస్టుకాలనీలో వ్యర్థాల తొలగింపు

రాయదుర్గం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని జర్నలిస్టు కాలనీ ఆర్చ్ వద్ద గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు ట్రాక్టర్లు, టిప్పర్లతో డెబ్రిస్‌ను డంప్ చేస్తున్నారు. కాలనీవాసులు హెచ్చరిస్తున్నా రాత్రివేళల్లో యథేచ్ఛగా డంప్ చేసి వెళ్తున్నారు. కాలనీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు నిఘా వేసి డంపింగ్ చేస్తున్న వ్యాన్‌ను పట్టుకుని జీహెచ్ఎంసీ సిబ్బందికి అప్పగించారు. దీంతో వారికి రూ.25వేలు జరిమానా విధించారు. కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతిని కలిసి డెబ్రిస్ తొలగించాలని వినతిపత్రం ఇవ్వగా ఏఎంహెచ్ శ్రీకాంత్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ కృష్ణ సిబ్బందితో వచ్చి డెబ్రిస్ తొలగించారు.

ట్రిపుల్ ఐటీలో 1200 మొక్కలు నాటిన ఫెడ్‌ఎక్స్

రాయదుర్గం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ ఫెడ్‌ఎక్స్ కార్పొరేషన్ వన్ ట్రీ ప్లాంటెడ్ సంస్థతో కలిసి ఫెడెక్స్ కేర్స్ గ్లోబల్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో 1200 మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని పెంచవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు. జీవ వైవిధ్యం, కార్బన్ సేకరణ తదితర అంశాలపై వివరించారు. దేశంలో 2.2 హెక్టార్ల విస్తీర్ణంలో 23వేలకు పైగా స్థానిక వాతావరణానికి అనుగుణమైన చెట్లు నాటనున్నట్లు ఫెడ్‌ఎక్స్ ప్రతినిధులు తెలిపారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం బాలానగర్ డివిజన్‌లోని వినాయకనగర్‌లో జరుగుతున్న రోడ్డు పనులను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు కటింగ్ ఎంత వరకు చేశారన్న విషయంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కవిత, కాలనీ అధ్యక్షుడు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఇవేం రోడ్లు..?

- గుంతలమయంగా మారిన రహదారులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పాదచారులకు సైతం తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- మండిపడుతున్న ప్రజలు



శ్రీదేవి థియేటర్ రోడ్డు నుంచి రాజేందర్‌రెడ్డి కమాన్ వెళ్లే రోడ్డు

చందానగర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్-21 పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. గుంతలు, కంకర తేలి ప్రమాదకరంగా మారుతున్నాయి. కాలనీలు, బస్తీల్లోని అంతర్గత రహదారులను బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లపై వెళ్తూ ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నారు.



హుడా కాలనీ సాయిబాబా ఆలయం రోడ్డు..

అధ్వానంగా రోడ్లు..

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి హుడాకాలనీ సాయిబాబా దేవాలయం, జాతీయ రహదారి గంగారం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి కేఎస్ఆర్ మీదుగా అపర్ణ హిల్ పార్క్ వరకు, చందానగర్ జాతీయ రహదారి నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు, చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ హుడా పార్క్ నుంచి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి గంగారం చౌరస్తా వరకు, తారానగర్ పోచమ్మ దేవాలయం నుంచి సాయిమారుతి ఎన్‌క్లేవ్ అనసూయ అపార్ట్‌మెంట్ వరకు గల రోడ్లు గుంతలతో అధ్వానంగా మారాయి.

మరమ్మతులు ఇలాగేనా..?

గుంతలమయంగా మారిన రోడ్లపై వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్నిచోట్ల సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతల్లో బీటీ మిక్స్ చేసి, మరికొన్ని బీటీ రోడ్లలో ఏర్పడిన గుంతల్లో సీసీ మిక్స్ చేసి మరమ్మతులు చేశారు. దీంతో అవి రెండు మూడు రోజులకే తిరిగి గుంతలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు గుంతలను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.



పీజేఆర్ స్టేడియం నుంచి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు గల రోడ్డులో గుంతలు

మరమ్మతులు చేపట్టాలి

ఇటీవల కురిసిన వర్షాలకు చందానగర్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతల రోడ్లపై నడవాలంటే పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలి. **- జనార్ధన్, చందానగర్**

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

భారీ వర్షాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాలు తగ్గిపోయి 20 రోజులు అవుతున్నా మరమ్మతులు చేయడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.
- తాడిబోయిన రామస్వామి, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధి



పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ సూరజ్ పిన్ని

నగర పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం

- ఒత్తిడితో కూడిన జీవనం, నిద్రలేమి కారణం: ఏఐఎన్‌యూ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి

పంజాగుట్ట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి, నిద్రలేమి కారణంగా పురుషులు వంధ్యత్వ సమస్యలు పెరుగుతున్నాయని బంజారాహిల్స్ ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని పురుషుల్లో వంధ్యత్వం పెరుగుతోం దని, ప్రతీ ఇద్దరు మహిళలు, పురుషుల్లో లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాం పోస్టరును కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సూరజ్ పిన్నితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ, పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతాన రాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించామన్నారు. పురుషుల కోసం రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్షలు ఉంటాయని తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అధ్యక్షుడి బహిష్కరణ

- మరికొందరిపైనా వేటు
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభల నిర్వహణ కార్యక్రమాల కోసం అడహక్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి టీడబ్ల్యూజేఎఫ్ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితూడి బాపూరావును శాశ్వతంగా బహిష్కరించాలని తీర్మానించింది. వీరి ప్రాథమిక సభ్యత్వాన్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 'వీరంతా కొంతకాలంగా సంఘం నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో టీబ్ల్యూజేఎఫ్‌కు భంగం కలిగిస్తూ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. సంఘం సభ్యత్వ రుసుంను దుర్వినియోగం చేశారు. ఇక నుంచి వీరికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)తో ఎలాంటి సంబంధం లేదు. వీరు నిర్వహించే సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు టీడబ్ల్యూజేఎఫ్‌కు సంబంధం లేదన్న విషయాన్ని జర్నలిస్టు మిత్రులు, సంఘం శ్రేయోభిలాషులు గుర్తించాలని' టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య పేర్కొన్నారు.

వీసా గడువు ముగిసినా అక్రమంగా తిష్ఠ


- నైజీరియన్ స్మగ్లర్ ఆటకట్టించిన హెచ్ న్యూ టీమ్
- దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): వీసా గడువు ముగిసిన నగరంలో అక్రమంగా ఉంటూ డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ) డీసీపీ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం... నైజీరియాకు చెందిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. స్టూడెంట్ వీసాపై 2021 లో ఇండియాకు వచ్చి బెంగళూరులోని నోబుల్ కాలేజీలో బీసీఏలో చేరాడు. కొద్దిరోజులకే చదువు మానేసిన ఓన్యూక్వూ కిలేచీ విక్టర్.. బెంగళూరులోని నైజీరియన్స్‌తో కలిసి కమీషన్ తీసుకుని బెంగళూరు, హైదరాబాద్‌లోని పెడ్లర్స్‌కు డ్రగ్స్ సరఫరా చేసేవాడు. డ్రగ్స్ స్మగ్లర్స్‌పై నిఘా పెట్టిన హెచ్‌న్యూ పోలీసులు.. బంజారాహిల్స్‌లో ఓ డ్రగ్స్ పెడ్లర్‌తో కలిసి ఓన్యూక్వూ కిలేచీ విక్టర్ తిరుగుతున్నట్లు సమాచారం అందింది. రంగంలోకి దిగిన హెచ్ న్యూ పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. పెడ్లర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నైజీరియన్ వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడం, 2024 ఏప్రిల్‌లోనే వీసా గడువు ముగిసిపోయినట్లు గుర్తించారు. అతని పాస్‌పోర్టు మాత్రమే 2028 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉంది. దీంతో ఓన్యూక్వూ కిలేచీ విక్టర్‌ను దేశం నుంచి బహిష్కరించి డిపోర్టేషన్ చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టులో విమానం ఎక్కించి వారి దేశానికి డిపోర్టేషన్ చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 11 మంది నైజీరియా స్మగ్లర్స్‌ను హెచ్ న్యూ పోలీసులు డిపోర్టేషన్ చేశారని, 2022 నుంచి ఇప్పటి వరకు 33 మంది విదేశీ స్మగ్లర్స్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

విద్యార్థినిపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు, రూ. 10 వేలు జరిమానా

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో జూనియర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ సీనియర్ విద్యార్థికి న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే... సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన ఆశం శ్రీరాములు(18) నగరంలోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న జూనియర్ విద్యార్థిని(16)పై కన్నేశాడు. ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. బాలిక నగ్న ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. వాటిని చూపించి డబ్బు ఇవ్వాలని వేధించాడు. ఈ క్రమంలో బాలికపై శ్రీరాములు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కాలేజీ వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తల్లిదండ్రులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా లాలాగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు పక్కాగా ఆధారాలు సేకరించి నిందితుడుని నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు శ్రీరాములుకు 25 జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారు.



తెలుగు చిత్రకళా రంగంలో తమదైన ప్రత్యేకతకు చాటుకున్న ఆరుగురు ఆర్టిస్టులు గీసిన 'బ్లాక్ అండ్ వైట్' రేఖాచిత్రాల మాలికలు కళాభిమానులను అలరిస్తున్నాయి. రకరకాల థీమ్స్‌తో తెల్ల కాగితంపై నల్ల గీతలతో ఆకృతి దాల్చిన 90కుపైగా రేఖాచిత్రాలు అదుర్స్ అనిపించాయి. శంకర్ పామర్తి, తల్లావజల శివాజి. మాకినీడి శ్రీనివాసరామ్, రాజేష్ నాగులకొండ తదితరులు వేసిన ఈ చిత్రాలు బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని ఐకాన్ ఆర్ట్‌గ్యాలరీలో ప్రదర్శిస్తున్నారు. ఈ నెల 16 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందనినిర్వాహకులు చెప్పారు.

- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)


బాల్‌రెడ్డినగర్‌లోని మ్యాన్‌హోల్ దుస్థితి ఇదీ


శ్రీనివాస్‌నగర్‌లో కుంగిన మ్యాన్‌హోల్ పైకప్పు


న్యూ వివేకానందనగర్‌లో లీకవుతున్న మురుగు

గల్లీకో మ్యాన్‌హోల్ శిథిలం

- భారీ వాహనాలు వెళ్లడంతో కుంగిపోతున్న మ్యాన్‌హోళ్లు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- దుర్వాసనతో జనం ఇబ్బంది

కుత్బుల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ఏ వీధిలో చూసినా శిథిలమైన మ్యాన్‌హోళ్లు దర్శనమిస్తున్నాయి. భారీ వాహనాలు వెళ్లి కుంగిపోవడంతో పాటు అక్కడక్కడ మురుగునీరు లీకవుతూ రోడ్లపై పారుతోంది. కొన్ని కాలనీల్లో నడిరోడ్డుపై మ్యాన్‌హోళ్ల ధ్వంసం కావడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిలో ఎవరైనా పడిపోతారేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగిలిన మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు లీకవడం వల్ల దుర్వాసన వెదజల్లుతోందని, దీంతో ఇళ్ల తలుపులు తెరిచి ఉంచలేకపోతున్నామని పలువురు వాపోతున్నారు. మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని, సంబంధిత ఉన్నతాధికారులైనా తమ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.


కుంగిన డ్రైనేజీ లైన్‌పై వేసిన ఇనుప జాలీ

ఎక్కడెక్కడంటే...

- బాల్‌రెడ్డినగర్‌లోని సురేందర్‌రెడ్డి గార్డెన్స్ వద్ద మ్యాన్‌హోల్‌ను తవ్వించి మరమ్మతులు చేయించిన అధికారులు ప్యాచ్ వర్క్‌లు చేయకుండా వదిలేయడంతో వాహనదారులు అందులో పడిపోతున్నారు.
- ప్రసూననగర్ నుంచి వాజ్‌పేయినగర్ వెళ్లే రోడ్డులో వరద నీరు వెళ్లేందుకు అధికారులు బాక్స్ డ్రైన్ నిర్మించి జాలీ ఏర్పాటు చేశారు. దానిపై నుంచి వాహనాలు వెళ్లడంతో లోపలికి కుంగిపోయింది.
- న్యూవివేకానందనగర్‌లోని ప్లాట్ నం. 49 నుంచి వాజ్‌పాయేనగర్ వెళ్లే రోడ్డులో డ్రైనేజీ మురుగు లీకవుతూ దుర్గంధం వెదజల్లుతోంది.
- శ్రీనివాస్‌నగర్‌లోని ఇంటి నం. 6-61/2వ మ్యాన్‌హోల్ పైకప్పు లోపలికి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది.


శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ప్రజలు

సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన పలువురు శ్రీశైలంగౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరు తూ వినతిపత్రాలు అందజేయగా, మరికొందరు పలు కార్యక్రమాలకు రావాలని కోరుతూ ఆహ్వానపత్రికలు అందజేశారు. వినతి పత్రాలు అందజేసిన వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పరీక్ష ఫీజు మొత్తాన్ని హెచ్‌ఎంకు అందజేస్తున్న బుచ్చిరెడ్డి

టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన బుచ్చిరెడ్డి

షాపూర్‌నగర్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లించి అండగా నిలుస్తున్నాడు గాజులరామారం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి. గాజులరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 80 మంది పరీక్ష ఫీజు మొత్తాన్ని పాఠశాల హెచ్‌ఎం అశోక్‌రెడ్డికి బుచ్చిరెడ్డి బుధవారం అందజేశారు. విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యులు బుచ్చిరెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన సాయం చేయడం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. టెన్త్ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించే విద్యార్థికి ఉన్నత విద్య కోసం సాయం అందిస్తానని, విద్యార్థుల సాయంత్రం స్టడీ అవర్స్‌లో పతి రోజు స్నాక్స్ అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, సామాజికవేత్త మధుబాబు చికిలే, అంజి ముదిరాజ్, శ్రీధర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ఐక్యమత్యంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే

పేట్ బషీరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ సంఘం సభ్యులు ఐక్యమత్యంగా ఉంటూ కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదామహ్మద్ రఫీ, అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్ గౌడ్, ప్రతాప్‌రెడ్డి, బీసు వెంకటేష్‌గౌడ్, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


బాపూనగర్‌లో ఓ బాలిక చుట్టూ గుమికూడిన వీధి కుక్కలు

వీధి కుక్కల సంచారంతో భయం.. భయం

కుత్బుల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్‌పేయినగర్, బాపూనగర్‌లలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఆయా బస్తీల కూడళ్లలో గుంపులుగా సంచరిస్తూ అటుగా వెళ్లే వారి వెంటపడి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా ఉదయం, సాయంత్రం సమయంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లి, వస్తున్నప్పుడు వెంట పడుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. బుధవారం ఉదయం బాపూనగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఓ విద్యార్థినిని వెంబడిస్తుండగా స్థానికులు కేకలు వేయడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి వీధుల్లో కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్


పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ఘనంగా బొంగునూరి కిషోర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దుండిగల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం దపోచంపల్లిలో అభిమానులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కిషోర్ రెడ్డికి పలువురు నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, చరణ్‌కౌశిక్‌యాదవ్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొని కిషోర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు


ఇళ్లకు అడ్డుగా ఉందని నరికివేసిన చెట్టు మొదలు

ఇష్టానుసారంగా చెట్టును కొట్టేశారు!

కుత్బుల్లాపూర్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఓపక్క పెద్ద ఎత్తున వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, మరో పక్క ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ప్రభుత్వ ఆశయానికి విరుద్ధంగా జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ సాయిబాబా ఆలయం వీధిలో రోడ్డు పక్కన ఉన్న భారీ చెట్టును కొందరు తొలగించారు. ఆ ప్రాంతంలో ఇల్లు నిర్మిస్తున్న ఓ వ్యక్తితో పాటు సమీపంలోని ఇళ్లకు అడ్డుగా ఉందని ఆ చెట్టును నరికేశారని స్థానికులు అంటున్నారు. ఇలా ఇష్టానుసారంగా చెట్లను నరికివేసే వారిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే మరోసారి ఎవ్వరూ చెట్లను తొలగించాలంటే భయపడతారని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.


హార్టికల్చర్ అధికారులు తొలగించిన మొక్కలు

డివైడర్ మధ్యలోని మొక్కల తొలగింపు

- ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదని తొలగించిన అధికారులు

పేట్‌బషీరాబాద్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని డివైడర్ మధ్యలో గల కానో కార్పస్ మొక్కలను హార్టికల్చర్ అధికారులు తొలగిస్తున్నారు. ఏపుగా పెరిగిన ఈ మొక్కల కొమ్మలు డివైడర్‌కు అటు, ఇటు ఉండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, వీధి లైట్లు కన్పించడంలేదని, వాటిని తొలగించాలని కోరుతూ ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్స్ మున్సిపల్ అధికారులకు, హార్టికల్చర్ అధికారులకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. సీనియర్ సిటిజన్స్ వినతి మేరకు మొక్కలను తొలగిస్తున్నట్లు హార్టికల్చర్ మేనేజర్ రాఘవరెడ్డి తెలిపారు.


అఖిల పక్షం నాయకులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశం

యువత పెడదారి పట్టకుండా చూడాలి

- సీఐకి అఖిల పక్షం నాయకుల వినతి

జీడిమెట్ల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గంజాయిని నిషేధించాలని కోరుతూ జగద్గిరిగుట్టలో అఖిల పక్షం నాయకులు, అన్ని బస్తీల కమిటీల ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14న జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్ద మానవహారాన్ని నిర్వహిం చాలని తీర్మానం చేసిన అఖిల పక్షం నాయకులు మంగళవారం సాయంత్రం జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశంను కలిశారు. ప్రతి బస్తీలో పోలీసులు సమావేశం నిర్వహించి యువత పెడదారి పట్టకుండా చూడాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన సీఐ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి బస్తీలో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, కొనుగోలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని కమిటీ సభ్యులకు సీఐ సూచించారు. మానవహారంలో తమ సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అఖిల పక్షం నేతలు హరినాథ్ రాములు, సాయి పంతులు, సాజిద్, సతీష్, సదానందం, సాయిలు, రాజు, రవీంద్ర, శ్రీనివాస్, చారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.